أوقاف الراجحي
AL RAJHI ENDOWMENT

Teach Me Islam Program Series

Gift
Not For Sale

# ఇస్లామీయ ప్రవర్తన

Prepared By

**Zulfi Guidance Center**

Telgo

Printed on account of
**Saleh Abdulaziz Al Rajhi Endowment Management**
(May God bestow mercy on him, his offspring and all Moslems)

www.rajhiawqaf.org

# الأخلاق في الإسلام

أعده وترجمه للغة التلغو

## شعبة توعية الجاليات في الزلفي

الطبعة الأولى: ١٤٢١/٩ هـ.


ح المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي . ١٤٢١هـ

*فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر*

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات (الزلفي)

الأخلاق في الإسلام - الزلفي .

٢٨ ص ؛ ١٢ × ١٧ سم

ردمك : ٦ - ٠٠ - ٨٦٤ - ٩٩٦٠

(النص باللغة التلجو)

١ . الأخلاق الإسلامية أ. العنوان

ديوي ٢١٢ ٢١/٤٣٧٥

رقم الايداع ٢١/٤٣٧٥

ردمك : ٦ - ٠٠ - ٨٦٤ - ٩٩٦٠

الصف والإخراج: **شعبة توعية الجاليات في الزلفي**

# الأخلاق في الإسلام
# ఇస్లామియ ప్రవర్తన

సర్వ స్తోత్రములకు అర్హుడు అల్లాః మాత్రమే. దైవప్రవక్త ﷺ పై శాంతి, కరుణా కురువు గాకా.
అల్లాః మనకు ఇస్లాం వరాన్ని అనుగ్రహించినందుకు, సద్గుణాలు (అవలంభించాలని) ప్రోత్సహించినందుకు, సద్గుణం గలవారికి గొప్ప ప్రతిఫలం సిద్ధ పరచినందుకు మనము ఆయన స్తోత్రము పఠించాలి.
సద్గుణ సంపన్నులయి యుండుట ప్రవక్తల, పుణ్యాత్ముల గుణం. సద్గుణాల వలన స్థానాల్లో ఉన్నతము లభించును. సర్వ సద్గుణాలు ఇమిడియున్న ఒకే ఒక వాక్యంలో అల్లాః ప్రవక్త ﷺ ను ఇలా ప్రశంసించాడు.

قال تعالى: ﴿ وَإِنَّكَ لَعَلَى خُلُقٍ عَظِيمٍ ﴾ القلم ٤

అల్లాః ఆదేశం: ﴾నీవు నిస్సందేహంగా మహోన్నతమైన శీలం కలవాడవు﴿. (68: ఖలం: 4)
సద్గుణం ప్రేమ, అప్యాయతను జనిస్తుంది. దుర్గుణం వలన ద్వేషం, ఈర్ష్యలు పుడతాయి. సద్గుణం కలిగియున్నవారి ఫలపర్యవసానము ఇహపరాల్లో స్పష్టమై యుంది. అల్లాః దైవభయభీతిని సద్గుణంతో కలిపాడు. ప్రవక్త ఆదేశం:

قال ﷺ: ((أكثر ما يدخل الناس الجنة تقوى الله وحسن الخلق)) أخرجه الترمذي والحاكم.

"అనేక మందిని స్వర్గములో ప్రవేశింపచేసేవి దైవ భీతి మరియు సత్ప్రవర్తన". (తిర్మిజీ: 2005, హాకిం).

నగుమోముతో ఉండుట, మంచి చేయుట, తోటి మానవులకు బాధ కలిగించకుండ ఉండుట సద్గుణాల్లో లెక్కించబడుతాయి. వీటితో పాటు మంచి విధంగా మాట్లాడుట, కోపాన్ని దిగమింగుట, కోపం వచ్చినా అది పైకి అగపడుకుండ ఉండుట, బాధను సహించుట కూడా ఆవశ్యకమైనవిగా ఒక ముస్లిం భావిస్తాడు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

قال ﷺ: ((**بعثت لأتمم مكارم الأخلاق**)) رواه أحمد والبيهقي والحاكم وصححه

"సద్గుణాలను సంపూర్ణం చేయడానికి నన్ను పంపడం జరిగింది". (అహ్మద్, బైహఖీ, హాకింలు సేకరించారు. ఇది సహీ హదీసు అని హాకిం తెలిపారు).

أوصى رسول الله ﷺ أبا هريرة ﷺ بقوله: ((**يا أبا هريرة! عليك بحسن الخلق**)) قال أبو هريرة: وما حسن الخلق؟ يا رسول الله! قال: ((**تصل من قطعك، وتعفو عمن ظلمك، وتعطي من حرمك**)) رواه البيهقي في الشعب

అబూ హురైరా ﷺ కి ఉపదేశిస్తూ ప్రవక్త ﷺ ఇలా అన్నారు: "అబూ హురైరా! సద్గుణ సంపన్నుడై యుండుట ఆవశ్యకమైనదిగా భావించు". సద్గుణం అంటేమిటి? ప్రవక్తా అని అబూ హురైరా ﷺ ప్రశ్నించారు. దానికి ప్రవక్త ﷺ "నీతో బంధుత్వం తెంచుకున్నవారితో నీవు బంధుత్వం పెంచుకో, నీకు అన్యాయం చేసిన వారిని మన్నించు, నీకు ఇవ్వనివారికి నీవు ఇవ్వు" అని సమాధానమిచ్చారు. (ఈ హదీసు "షోఅబుల్ ఈమాన్" గ్రంథంలో బైహఖీ సేకరించారు).
ముస్లిం సోదరుడా! ప్రశంసనీయమైన ఈ సద్గుణం యొక్క అనన్యమైన ప్రతిఫలం, గొప్ప ప్రభావాన్ని చూడు. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

قال رسول الله ﷺ: ((إن المؤمن ليدرك بحسن خلقه درجة الصائم القائم))

"నైతిక గుణాల వల్ల ఒక వ్యక్తికి ఉపవాసమున్న వారి మరియు రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ సలుపు వారంత స్థానం లభించును". (అహ్మద్).
సద్గుణాన్ని సంపూర్ణ విశ్వాసంతో ప్రవక్త ﷺ జత పర్చారు. ఆయన ప్రవచనం:

قال رسول الله ﷺ: (( أكملُ المؤمنين إيماناً أحسنُهم خُلقاً وخيارُكم خيارُكم لِنسائهم )) أبو داود

"సత్ప్రవర్తన గలవారే సంపూర్ణ విశ్వాసము గలవారు, ఇల్లాలితో మంచిగా ప్రవర్తించే వారే మంచివారు". ఉల్లేఖన: అబూ హురైర ﷺ. (అబూ దావూద్).

قول الرسول ﷺ ((أَحَبُّ النَّاسِ إِلَى اللهِ أَنفَعُهُم وَ أَحَبُّ الأَعمَالِ إِلَى اللهِ -عَزَّوَجَلَّ- سُرُورٌ تُدخِلُهُ عَلَى مُسلِمٍ، أَو تَكشِفُ عَنهُ كُربَةً، أَو تَقضِي دَيناً، أَو تَطرُدُ عَنهُ جُوعاً، وَلَأَنْ أَمشِيَ مَعَ أَخِي المُسلِمِ فِي حَاجَةٍ أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أَعتَكِفَ فِي المَسجِدِ شَهراً )) رواه الطبراني

ప్రవక్త ﷺ ఈ ప్రవచనాన్ని గమనించు: "అల్లాహ్‌కు తన దాసుల్లో ప్రియుడు తన సోదరులకు లాభం చేకూర్చువాడు. సత్కార్యాల్లో అల్లాహ్‌కు అతి ప్రియమైనవి నీవు నీతోటి ముస్లింను సంతోష పరుచుట, లేక అతనిపై ఉన్న ఓ కష్టాన్ని తొలగించుట, లేక తోటి ముస్లింపై ఉన్న ఋణాన్ని తీర్చుట, లేక ఆకలి బాధతో ఉన్నవారికి అన్నం పెట్టి ఆ బాధ నుండి తప్పించుట". ఇంకా ప్రవక్త ﷺ ఇలా తెలిపారు: "ఒక ముస్లిం సోదరుని వెంట ఉండి అతని అవసరాన్ని తీర్చడం, ఒక నెల మస్జిద్‌లో "ఏతికాఫ్" (ప్రార్థన చేస్తూ మస్జిద్‌లో ఉండుట) కంటే నాకు ఎంతో ప్రియమైనది". (తబ్రాని).

ముస్లిం సోదరుడా! మృదువుగా, ప్రేమగా ఒక మాట నీవు మాట్లాడినా అది నీకు ఒక "సదకా" (దానం) చేసినంత పుణ్యం. ప్రవక్త ﷺ ప్రవచనం: "ఒక మంచి మాట మాట్లాడుట కూడ ఒక "సదకా" (దానం). (బుఖారి, ముస్లిం).

ఇంత పుణ్యం ఎందుకనగా, మంచి మాటలో ప్రశంసనీయమైన ప్రభావం ఉంది. మనస్సులను చేరువుగా చేస్తుంది. హృదయాల్ని ప్రేమతో నింపుతుంది. ద్వేషాల్ని నశింపజేస్తుంది.

సద్వర్తన కలిగి యుండాలి, కష్టాన్ని సహించాలని ప్రోత్సహించే దైవప్రవక్త ఆదేశాలు అనేకమున్నవి. అందులో ఒకటి:

قال رسول الله ﷺ: (( اتق الله حيثما كنت وأتبع السيئة الحسنة تمحها وخالق الناس بخلق حسن)) رواه الترمذي

"ఎక్కడ ఉన్న అల్లాహ్‌తో భయపడు. పాపము జరిగిన వెంటనే పుణ్యము చేయి. అందువలన పాపము తూడ్చుకు పోవును. ప్రజల ఎడల సత్ప్రవర్తన తో మెలుగు". (తిర్మిజీ: 1988)
ముస్లిం వ్యక్తి ఎక్కడ ఉన్నా, ఏ కాలంలో ఉన్నా ఇదే సద్వర్తనతో ఉంటాడు. తన సద్వర్తన కారణంగా ప్రజలకు ప్రియుడయి ఉంటాడు. ఏ దారిన వెళ్ళిన ఎక్కడికి వెళ్ళిన ప్రజలకు చేరువుగా ఉంటాడు. తను ఒక మెతుకు తన భార్యకు తినిపించిన ఇస్లాంలో అతనికి ఒక పుణ్యాం ఉంది. ప్రవక్త ﷺ ప్రవచనం:

قال رسول الله ﷺ: ((وإنك مهما أنفقت من نفقة فهي صدقة، حتى اللقمة ترفعها إلى في امرأتك)) رواه البخاري

"నీవు ఖర్చు చేసే ఒక్కో దానికి ఒక్కో పుణ్యాం. నీవు నీ భార్యకు ఒక మెతుకు తినిపించిన అది నీకు పుణ్యాం". (బుఖారి).
ప్రియ సోదరా! విశ్వాసులు పరస్పరం సహోదరులు. ముస్లిం వ్యక్తి తన కొరకు ఇష్టపడినదాన్ని తన సహోదరుని కొరకు ఇష్టపడుట తప్పనిసరి. నీకు ఏది ఇష్టమున్నదో చూసి నీ ముస్లిం సహోదరునికి అదే ఇవ్వు. నీవు నీ కొరకు అసహ్యించుకునే దాన్ని అతనికి దూరంగానే ఉంచు. జాగ్రత్తా! అల్లాహ్‌ను పోషక దైవముగా, ఇస్లాంను తన ధర్మముగా, ముహమ్మద్ ﷺను దైవప్రవక్తగా విశ్వసించిన వ్యక్తిని అవమానపరచకు. అలా చేయకూడదని ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారు.

قال رسول الله ﷺ (( بحسب امرىء من الشر أن يحقر أخاه المسلم.)) رواه مسلم

"ఒక ముస్లిమును హీనపరచడం దుష్ప్రవర్తనగల వ్యక్తి చిహ్నం". (ముస్లిం).
ముస్లిం సోదరుడా! ఇది అన్ని వేళల్లో సులభమైన మార్గం, తేలికైన ఆరాధన.

قال ﷺ لأبي الدرداء: ((ألا أدلك على أيسر العبادات وأهونها على البدن؟)) قال أبو الدرداء: بلى يا رسول الله! فقال ﷺ: ((عليك بالصمت، وحسن الخلق، فإنك لن تعمل مثلها))

ఒక సారి ప్రవక్త ﷺ అబూ దర్దా ర నుద్దేశించి "ఆరాధనల్లో సులభమైనది, శారీరకంగా తేలికైన ఓ విషయం నీకు తెలుపనా?" అని అడిగారు. తప్పక తెలుపండి దైవప్రవక్తా అని విన్నవించుకున్నారు అబూ దర్దా ర. అప్పుడు దైవప్రవక్త ﷺ "మౌనంగా ఉండుట, సద్గుణ సంపన్నుడయి యుండుట ఆవశ్యకమైనదిగా భావించు, అలా ప్రవర్తించు. అలాంటి మరో ఆచరణ నీవు చేయలేవు" అని దైవప్రవక్త ﷺ హితవు చేసారు.

సద్గుణ సంపన్నుడయిన విశ్వాసునికి తన సద్వర్తన ప్రతిఫలం, రాత్రంతా తహజ్జుద్ చేసే మరియు పగలు ఉపవాసముండే విశ్వాసుని ప్రతిఫలంతో సమానం. ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు. "నైతిక గుణాల వల్ల ఒక వ్యక్తికి ఉపవాసమున్న వారి మరియు రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ సలుపు వారంత స్థానం లభించును". ఈ హదీసు ఆధారంగానే అబూ దర్దా ర ఇలా చెప్పేవారు: విశ్వాసుడు తన ప్రవర్తను సంస్కరించుకుంటూ ఉంటాడు. చివరికి అతని సద్వర్తన అతన్ని స్వర్గంలో చేర్పుతుంది. మరొకతను తన ప్రవర్తన సంస్కరణ చేయడు. చివరికి అతని దుష్ప్రవర్తన అతన్ని నరకంలో పడేస్తుంది.

## సద్వర్తన నిదర్శనాలు

సద్వర్తన అంటే అందులో ఎన్నో గుణాలు చేరుతాయి. అందులో కొన్ని ఈ క్రిందివి.

మనిషి ఎక్కువ లజ్జగలవాడయి ఉండాలి. ఒకరికి బాధ కలిగించకుండ, లాభం చేకూర్చాలి. సత్యవంతుడు, తక్కువ మాట్లాడువాడు, ఎక్కువ పనిచేసేవాడయి ఉండాలి, వృధా విషయాల నుండి దూరంగా, బంధుత్వాన్ని పెంచువాడు, సహనపరుడు, కృతజ్ఞుడు, సంతృప్తి పడువాడు, సహనశీలి, మృధువుడు,

సౌశీల్యుడు, కనికరుడు అయి ఉండాలి. దూషించువాడు, శపించువాడు, చాడీలు చెప్పువాడు, పరోక్షంగా నిందించువాడు, తొందరపాటుగలవాడు, పిసినారి, ఈర్ష్యాపరుడు అయి ఉండకూడదు. సంతోషము, ఉల్లాసము, ఆనందముతో ఉండి. ప్రేమ అల్లాః కొరకే ఏ దానితోనైనా సంతృప్తి ఉంటే అదీ దైవం కొరకే, అసహ్యం ఉంటే అదీ దైవం కొరకే ఉండాలి.
సద్వర్తనగల వ్యక్తి ప్రజలు బాధ కలిగిస్తే ఓర్పు వహిస్తాడు. వారితో ఏదైనా తప్పు జరిగితే ఏదో ప్రతికూలమైన హేతువు ఉండవచ్చు అని భావిస్తాడు. వారి తప్పుల్ని పట్టడానికి వారి వెంట పడకుండ ఉండడానికి, వారి లోపాలను, రహస్యాలను దేపులాడకుండ ఉండే ప్రయత్నం చేస్తాడు. అలాంటివాడు ఏ స్థితిలోగాని దుర్గుణుడు, దుష్ప్రవర్తన గలవాడు కావటం అసంభవం.
అనేక చోట్ల దైవప్రవక్త ﷺ సద్వర్తన ప్రాముఖ్యతను, సద్వర్తనగల వ్యక్తికి లభించే గొప్ప ప్రతిఫలాన్ని తాకీదుగా చెప్పారు.

وعن أسامة بن شريك قال: كنا جلوسا عند رسول الله ﷺ إذ جاءه أناس فقالوا: من أحب عباد الله إلى الله تعالى؟ قال: ((أحسنهم أخلاقا)) رواه الطبراني

ఉసామా బిన్ షరీక్ కథనం: మేము దైవప్రవక్త ﷺ సమక్షంలో కూర్చొని ఉండగా కొంత మంది వచ్చి ఇలా ప్రశ్నించారు. 'అల్లాకు తన దాసుల్లో ప్రియుడు ఎవడు? దానికి సమాధానంగా దైవప్రవక్త ﷺ "వారి లో నైతికగుణాలు కలిగి యున్న వ్యక్తి" అని చెప్పారు. (తబ్రానీ)

وعن عبد الله بن عمر قال سمعت رسول الله ﷺ يقول: (( ألا أخبركم بأحبكم إلي، وأقربكم مني مجلسا يوم القيامة؟)) قالوا: نعم يا رسول الله. قال: (( أحسنكم خلقا )) أخرجه الترمذي

అబ్దుల్లా బిన్ ఉమర్ ﷺ కథనం: దైవప్రవక్త ﷺ ఇలా ప్రశ్నించగా నేను విన్నాను. "మీలో నాకు ప్రియుడు మరి ప్రళయ దినాన నాకు తోడుగా ఉండే

వ్యక్తి ఎవరో మీకు తెలుపనా?". తప్పక తెలుపండి అని సహచరులు విన్నవించుకోగా "మీలో సద్ప్రవర్తన గల వ్యక్తి". అని ఆయన చెప్పారు. (అహ్మద్).

وقال ﷺ: ((ما مِن شَيءٍ أثقَلَ في مِيزَانِ العَبدِ يَومَ القِيَامَةِ من حُسنِ الخُلُق))

"ప్రళయ దినాన మానవుని త్రాసులో ఉంచబడే అత్యంత భారమయిన వస్తువు అతని "సత్ప్రవర్తన". (అహ్మద్)

## దైవప్రవక్త ﷺ ప్రవర్తన

దైవప్రవక్త ﷺ తమ సహచరులకు బోధించె ప్రవర్తనకు ఆయన గొప్ప నిదర్శనగా ఉండేవారు. సద్వర్తనను తమ సహచరుల మదిలో ఉపదేశాలతో నాటే ముందు తమ నడవడిక, ఆచరణతో ఉన్నతమైన సద్ప్రవర్తన ఏమిటో వారి మదిలో నాటేవారు.

عن أنس ؓ قال: خدمت النبي ﷺ عشر سنين، والله ما قال لي: أفٍّ قط، ولا قال لشيء: لِمَ فَعَلْتَ كَذَا؟ وَهَلاَّ فَعَلْتَ كَذَا؟ رواه مسلم

అనస్ ؓ కథనం: పది సంవత్సరాలు నేను దైవప్రవక్త ﷺ సేవలో ఉన్నాను. అల్లాహ్ సాక్షి! ఒక్కసారి కూడా నన్ను ఛీ, అని అనలేదు. ఇలా ఎందుకు చేసావు? అలా ఎందుకు చేయలేదు? అని ఏనాడు అనలేదు. (ముస్లిం).

وعنه ؓ قال: كنت أمشي مع رسول الله ﷺ وعليه برد نجراني غليظ الحاشية، فأدركه أعرابي فجبذه جبذة شديدة، حتى نظرت في صفحة عاتق رسول الله ﷺ وقد أثرت به حاشية البرد من شدة الجبذة، ثم قال: يا محمد مر لي من مال الله الذي عندك! فالتفت إليه رسول الله ﷺ وضحك، وأمر له بعطاء. رواه البخاري

"అనస్ ؓ కథనం: ఒక సారి నేను దైవప్రవక్త ﷺ వెనక నడుస్తుండగా -అప్పుడు ఆయన నజ్రాన్‌లో తయారైన మందమైన అంచుగల ఒక దుప్పటి వేసుకొని

యున్నారు- ఒక గ్రామీణుడు వచ్చి దుప్పటిని వడిగా లాగాడు. దాని వలన దైవప్రవక్త ﷺ మెడప్రక్కన మచ్చ ఏర్పడింది నేను స్వయంగా చూసాను. మళ్ళీ అతను ఇలా అడిగాడు. ముహమ్మద్! నీ సంరక్షణలో ఉన్న దైవధనం నాకింత ప్రసాదించు. దైవప్రవక్త ﷺ అతని వంక తిరిగి చూస్తూ నవ్వారు. అతనికి ఇవ్వ వలసినదిగా ఆదేశించారు. (బుఖారి).

దైవప్రవక్త ﷺ ఇంట్లో ఏమి చేసేవారని ఆయిషా రజియల్లాహు అన్హాను ప్రశ్నించినప్పుడు. ఆమె ఇలా చెప్పారు: ఆయన ఇంటి పనుల్లో తమ ఇల్లాలికి సహకరిస్తూ ఉండేవారు. నమాజ్ సమయమయిన వెంటనే వుజూ చేసుకొని నమాజ్ కొరకు మస్జిద్ వెళ్ళేవారు. (ముస్లిం).

وعن عبد الله بن حارث قال: (ما رأيت أحدا أكثر تبسما من رسول الله ﷺ) الترمذي

అబ్దుల్లాః బిన్ హారిస్ ؓ కథనం: దైవప్రవక్త ﷺ కంటే ఎక్కువ చిరునవ్వు నవ్వేవారిని నేను చూడలేదు. (తిర్మిజి).

దైవప్రవక్త ﷺ గుణవిశేషణాల్లో, ఆయన దాత, ఎన్నడూ పిసినారితనం చేయ లేదు. శూరుడు, సత్యం నుండి ఎన్నడూ వెనక్కి తిరగలేదు. న్యాయశీలి, ఎన్నడూ తీర్పు చేయడంలో అన్యాయం చేయలేదు. పూర్తి జీవితంలో సత్యవంతుడు, విశ్వసనీయుడు అనే ప్రఖ్యాతి చెందారు.

عن جابر قال: (ما سئل النبي ﷺ قط فقال: لا .) متفق عليه

జాబిర్ ؓ కథనం: దైవప్రవక్త ﷺ ఎవరైనా ఏదయినా అడుగుతె లేదు అని ఎన్నడూ అనలేదు. (బుఖారి, ముస్లిం).

ఆయన తమ సహచరులతో పరిహాసములాడేవారు. (ధనిక,పేద బేధ లేకుండా) అందరితో కలసి ఉండేవారు. పిల్లవాళ్ళను తమ వడిలో కూర్చొబెట్టి ఆటలాడే వారు. ఆహ్వానాన్ని అంగీకరించేవారు. వ్యాధిగ్రస్తుల్ని పరామర్శించేవారు. (అపరాధుల సాకును) ఒప్పుకునేవారు.

తమ సహచరులను వారికి నచ్చిన మంచి పేర్లతో సంబోధించేవారు. మాట్లాడు తుండేవారి మాట మధ్య అభ్యంతరం కలిగించే వారుకారు.

عن أبي قتادة ﷺ قال: لما جاء وفد النجاشي قام النبي ﷺ يخدمهم، فقال له أصحابه: نكفيك، فقال: ((إنهم كانوا لأصحابنا مكرمين، وإني أحب أن أكافئهم)).

అబూ ఖతాద ﷺ కథనం: ఒక సారి నజ్జాషి రాయబార బృందం ఒకటి దైవప్రవక్త ﷺ వద్దకు వచ్చినప్పుడు స్వయంగా దైవప్రవక్త ﷺ వారి సేవ చేస్తున్నది చూసి ఆయన సహచరులు దైవప్రవక్తా! మీరు ఉండండి మేము చేస్తాము అని విన్నవించుకోగా, ఆయన "వారు మా సహచరులతో మంచి విధంగా ప్రవర్తించారు. ప్రతీకగా నేను కూడా వారి ఆతిథ్యం మంచి విధంగా చేయాలనుకుంటున్నాను" అని అన్నారు.
ఇంకా దైవప్రవక్త ﷺ ఇలా అనేవారు: "నేను ఒక దాసున్ని, దాసుడు ఎలా తింటాడో అలాగే నేను తింటాను. అతను ఎలా కూర్చుంటాడో అలా నేను కూర్చుంటాను". ఆయన గాడిదపై స్వారి చేసేవారు. నిరుపేదలను పరామర్శించేవారు.

## సత్యత

విశ్వాసుడు సత్యవంతుడు. అన్ని స్థితుల్లో సత్యవంతుడు. తన ప్రభువు పట్ల ప్రజల ఎడల, తన మాటలో, చేష్టలో సత్యవంతుడు. అల్లాహ్ ఆదేశం:

قال تعالى: ﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَكُونُوا مَعَ الصَّادِقِينَ﴾ التوبة ١١٩

﴿విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్ కు భయపడండి. సత్యవంతులకు తోడ్పడండి﴾ (9: తౌబా: 119).

عن عائشة رضي الله عنها قالت: (ما كان خلق أبغض إلى رسول الله ﷺ من الكذب...) رواه أحمد

ఆయిషా రజియల్లాహు అన్హా కథనం: అబద్దం కంటే ఎక్కువ మరో ప్రవర్తన దైవప్రవక్త ﷺ కు అసహ్యంగా లేకుండింది. (అహ్మద్).

وسئل رسول الله ﷺ أيكون المؤمن جبانا؟ قال: ((نعم!)) قيل له: أيكون المؤمن بخيلا. قال: نعم! قيل له: أيكون المؤمن كذابا؟ قال: ((لا...)) رواه مالك

విశ్వాసుడు పిరికివాడగునా? అని దైవప్రవక్తను ప్రశ్నించినప్పుడు "అవును" అని అన్నారు. విశ్వాసుడు పిసినారగునా? అని అడిగినప్పుడు "అవును" అని అన్నారాయన. అబద్ధికారి కాగలడా? అని ప్రశ్న వచ్చినప్పుడు "లేదు" అని అన్నారు దైవప్రవక్త ﷺ. (మాలిక్).

ఇస్లాం ధర్మంపై ఒక అబద్ధాన్ని చెప్పడం అతి పెద్ద పాపం. అలాంటివారికి ప్రతిఫలంగా లభించేది నరకమే. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

قال ﷺ: ((مَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّداً فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ)) رواه البخاري

"ఎవరైతే ఉద్దేశ్య పూర్వకంగా ఒక విషయము స్వయంగా కల్పించుకొని ఆ అబద్ధాన్ని నాపై మోపుతాడో అతడు తన నివాసాన్ని నరకంలో నిర్మించు కోవలసి ఉంటుంది". (బుఖారి).

బాలల మనుస్సులో సైతం సత్యాన్ని నాటాలని, వారు ఆ మనుగడను అనుసరిస్తూ యౌవనంలో అడుగుపెట్టాలని ఇస్లాం మనల్ని ప్రోత్సహిస్తుంది. అబూ హురైరా ؓ ఉల్లేఖనంలో దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు:

عن أبي هريرة ؓ عن الرسول ﷺ قال: ((مَنْ قَالَ لِصَبِيٍّ: تَعَالَ، هَاكَ، ثُمَّ لَمْ يُعْطِهِ فَهِيَ كَذِبَةٌ)) رواه أحمد

"ఇదిగో, తీసుకో అని ఎవరైత ఒక పిల్లవాన్ని పిలిచి అతనికి ఏమి ఇవ్వకుంటే అది కూడా ఒక అబద్ధం" (అహ్మద్).

దైవప్రవక్త ﷺ తమ అనుచర సంఘాన్ని పరిహాసం, నవ్వించుటకయిన అబద్ధం విడనాడాలని ప్రోత్సహించారు.

عن أبي أمامة ؓ قال: قال رسول الله ﷺ : ((أَنَا زَعِيمٌ بِبَيْتٍ فِي وَسَطِ الجَنَّةِ لِمَنْ

تَرْكَ الْكَذِبَ وَإِنْ كَانَ مَازِحاً )) أخرجه ابوداود.

అబూ ఉమామ ؓ ఉల్లేఖించారు, దైవప్రవక్త ﷺ ఇలా శుభవార్త ఇచ్చారు: "పరిహాసానికయినా అసత్యము చెప్పని వ్యక్తి కోసం స్వర్గం మధ్యలో నివాసం లభిస్తుందని నేను హామీ ఇస్తున్నాను. *(అబూ దావూద్).*
ఒక వ్యాపారి తన సరుకు అమ్మడానికి అబద్ధం చెప్పుతాడు. వాస్తవానికి దైవప్రవక్త ﷺ అలా చేయకూడదని వారించారు. ఆయన ఆదేశం:

قال ﷺ: ((لاَ يَحِلُّ لِمُسلِمٍ يَبِيعُ سِلعَةً يَعلَمُ أنَّ بِهَا دَاءً (يعني: عيب) إلاَّ أخبَرَ بِهِ))

رواه البخاري

"ఒక ముస్లిం ఓ సరుకును అమ్మేటప్పుడు అందులో ఉన్న లోపం తెలిసి కూడా దాన్ని (కొనేవారికి) చెప్పకపోవుట ధర్మసమ్మతం కాదు". (బుఖారీ).

## అమానతు

ఇస్లాం తమ అనుచరులకు (విశ్వాసులు) అమానతులను అదా చేయాలని ఆదేశిస్తుంది. ప్రతి వ్యక్తి తను చేసే పని అది చిన్నదైనా, పెద్దదయినా తన ప్రభువు తన్నూ చూస్తున్నాడు అనే విషయం తెలుసుకోవాలి.
ముస్లిం తనపై అల్లాః విధించిన విషయాల్ని నెరవేర్చడములో విశ్వసనీయుడు. ప్రజల ఎడల ప్రవర్తించడంలో సయితం విశ్వసనీయుడు. అమానతు అంటే: ఒక వ్యక్తి ఏ పని అతనిపై విధించడం జరిగిందో దాన్ని అతను సంపూర్ణంగా చేయడానికి కృషి చేయడం అని భావం. అల్లాః ఆదేశం: సూరె నిసా 4, ఆయతు 58.

قال الله تعالى: ﴿إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَنْ تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَى أَهْلِهَا، وَإِذَا حَكَمْتُمْ بَيْنَ النَّاسِ أَنْ تَحْكُمُوا بِالْعَدْلِ﴾ النساء: ٥٨

﴿అమానతులను యోగ్యులైనవారికి అప్పగించండి. ప్రజల మధ్య తీర్పు చేసేటప్పుడు న్యాయంగా చేయండని అల్లాః మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు﴾

قال ﷺ : ((لاَ إِيمَانَ لِمَنْ لاَ أَمَانَةَ لَهُ، وَلاَ دِينَ لِمَنْ لاَ عَهْدَ لَهُ)) أخرجه أحمد

అనస్ ؓ ఇలా అన్నారు: మహాప్రవక్త ﷺ సెలవిచ్చారు: "ఎవరిలోనయితే అమానతు లేదో వారిలో ఈమాన్ (విశ్వాసం) లేదు. ఎవరిలో వాగ్దానాన్ని నిలబెట్టుకునే గుణం లేదో వారిలో ధర్మమే లేదు". (అహ్మద్)
అమానతు అంటే ఈ రోజుల్లో కొందరు అనుకునే విధంగా "ఒకరి వస్తువును భద్రంగా కాపాడి తను అడిగినప్పుడు తిరిగి ఇవ్వడం" అంత మాత్రం కాదు. అంతకంటే విశాలమైన భావాలు (విషయాలు) అందులో వస్తాయి. అమానతు అదా చేయడం, అప్పగించడం అంటే: ఒక వ్యక్తి ఏ పని, లేక విధి అతనికి నిర్ణయించబడిందో, అది ధర నికి సంబంధించినదైనా లేక ప్రాపంచిక వ్యవహా రాలకు సంబంధించినదైనా, ఙ ిదిని మనఃపూర్వకంగా నెరవేర్చాలి.

## వినయము

ముస్లిం అవమానానికి గురి కాకుండా వినయ, నమ్రతగలవాడై యుంటాడు. గర్వపడుట, అహంకరించుట ఒక ముస్లింకు వాంఛనీయంకాదు. అల్లాః ఆదేశం:

قال تعالى: ﴿وَاخْفِضْ جَنَاحَكَ لِمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِينَ﴾ الشعراء ٢١٥

﴿విశ్వాసులలో నిన్ను అనుసరించేవారి పట్ల మృధువుగా మెలుగు﴾ (26: షుఅరా: 215). దైవప్రవక్త ﷺ ప్రవచనం:

قال رسول الله ﷺ: ((ما تواضع أحدٌ لِلّهِ إلاّ رفعه )) أخرجه مسلم

"ఎవరయితే అల్లాః కొరకు వినమ్రుడవుతాడో అల్లాః అతన్ని ఉన్నతునిగా చేస్తాడు". (ముస్లిం).
మరో చోట దైవప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు: "మీరు వినయ, నమ్రత పాటించండి అని అల్లాః నాకు వహీ (సందేశం) పంపాడు. ఎంతవరకు అనగ మీలో ఒక వ్యక్తి మరో వ్యక్తిపై గర్వించకూడదు. ఒక వ్యక్తి మరో వ్యక్తికి అన్యాయం చేయకూడదు". (ముస్లిం).

వినయ, నమ్రత ప్రత్యక్ష రూపాలు: బీద, నిరుపేదలతో కూర్చుండుట, కలియ గలుపుగా ఉండాలి. వారిపై పెత్తనం చలాయించకూడదు, గర్వించకూడదు. ప్రజల మధ్య మందహాసముతో ఉండాలి. ఇతరులకంటే తనే ఉన్నతుడు, గొప్పవాడు అన్న ఫీలింగ్స్ (భావం) మనిషికి ఉండ కూడదు.
దైవప్రవక్త ﷺ మహాప్రవక్త అయినప్పటికి ఇంటిని శుభ్రపరిచేవారు, మేకపాలు పిండేవారు, బట్టలకు అతుకులు వేసి కుట్టుకునేవారు. ఆయన తమ బానిసతో కలసి తినేవారు. మార్కెట్ నుండి ఆయన స్వయంగా ఖరీదు చేసేవారు. విశ్వాసులైన చిన్న, పెద్ద, ధని, పేద బేధం లేకుండా కలిసేవారు, ముసాఫహా చేసేవారు.

## లజ్జా

లజ్జా, బిడియం విశ్వాస భాగాల్లో ఓ భాగం. బుఖారి, ముస్లిం గ్రంథాల్లో వచ్చిన దైవప్రవక్త ﷺ ఆదేశానుసారం: లజ్జా గుణం వలన మేలు తప్ప మరేమి చేకూ రదు. విశ్వాసునికి ఈ మహోన్నత గుణం ఆదర్శం. దైవప్రవక్త ﷺ. ఆయన మహాలజ్జ గుణం గలవారు. అబూ సఈద్ ؓ ఉల్లేఖనం ప్రకారం: దైవప్రవక్త ﷺ కు ఏదైనా విషయం అసహ్యం కలిగించిందంటే, అది మేము ఆయన ముఖము చూసి తెలుసుకునేవారము. లజ్జగుణం ముస్లింను సత్యమాట పలుకడం, విద్య అభ్యాసించడం, మంచిని ఆదేశించడం, చెడును నివారించడం నుండి ఆపదు. ఉదా: లజ్జగుణం ఉమ్మె సల్మా రజియల్లాహు అన్హా ను ఈ విషయాన్ని దైవప్రవక్త ﷺతో ప్రశ్నించడానికి అడ్డుపడలేదు. ఆమె ఇలా ప్రశ్నించారు: దైవప్రవక్తా! అల్లాః హఖ్ (ధర్మ) విషయాలు అడుగుటకు సిగ్గుపడడు. స్త్రీలకు స్వప్నస్ఖలనమైనచో స్నానం చేయుట తప్పని సరియా? "అవును స్వప్న స్ఖలనం అయినట్టు తెలిసి తడి చూసినచో స్నానం చేయాలి" అని ప్రవక్త సమాధానమిచ్చారు. (బుఖారి).
కాని లజ్జగుణం ముస్లింను అడ్డుపడితే అది: అతను దుష్కార్యాలు చేయు నప్పుడు. అతనిపై విధించబడినదానిని సంపూర్ణంగా నిర్వర్తించకుండ

ఉన్నప్పుడు. ఒకరి లోపాల్ని బహిర్గతం చేసేటప్పుడు. ఎవరికైనా నష్టం చేయాలని పూనుకున్నప్పుడు.
అల్లాహ్ పట్ల లజ్జగుణాంతో మెలగడం ఎంతైనా అవసరం. విశ్వాసుడు తన సృష్టికర్తైన అల్లాహ్ పట్ల సిగ్గుపడుతాడు. ఆయనే అతనికి ఉనికి ప్రసాదించి, అనేక వరాలు నొసంగాడు. కనుక ఆయన విధేయతలో, వరాల కృతజ్ఞత తెలుపుటలో అశ్రద్ధ చూపుటకు సిగ్గుపడాలి. దైవప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు: "సిగ్గుపడ టానికి ప్రజలకంటే అల్లాహ్ ఎక్కువ అర్హతగలవాడు". (బుఖారి).

# దుర్గుణాలు

## జుల్మ్ - (అత్యాచారం, అన్యాయం)

వాస్తవ ముస్లిం తరపున ఎన్నడూ ఒకరికి "జుల్మ్" కాదు. ఇస్లాంలో "జుల్మ్" నిషిద్ధం. అల్లాహ్ ఆదేశం:

قال تعالى: ﴿وَمَنْ يَظْلِمْ مِنْكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيرًا﴾ الفرقان ١٩

﴾మీలో ఎవడు "జుల్మ్"కి పాల్పడుతాడో, అతనికి మేము కఠిన శిక్షను రుచి చూపిస్తాము﴿. (25: ఫుర్ ఖాన్: 19).

قال النبي ﷺ : قال الله تعالى: ((يا عبادي إني حرمت الظلم على نفسي وجعلته بينكم محرما، فلا تظالموا...)) مسلم

దైవప్రవక్త ﷺ ఆదేశం: అల్లాహ్ ఇలా ఆదేశించాడు: "ఓ నా దాసులారా! నేను దౌర్జన్యాన్ని నిషేధిస్తున్నాను. మీరు కూడా ఒకరి పై నొకరు దౌర్జన్యం చేయడం నిషిద్ధం అని భావించండి, అలాగే ఆచరించండి". (ముస్లిం).
"జుల్మ్" మూడు రకాలు:

1- మానవుడు తన ప్రభువు పట్ల "జుల్మ్" చేయడం. అనగా తను తన ప్రభువును తిరస్కరించుట. అల్లాహ్ ఆదేశం:

قال تعالى: ﴿وَالْكَافِرُونَ هُمُ الظَّالِمُونَ﴾ البقرة ٢٥٤

﴿అవిశ్వాస మార్గం అవలంభించేవారే దుర్మార్గులు﴾ (2: బఖర: 254).
దైవారాధనలో ఇతరుల్ని భాగస్వామి చేయడం అనగ (దైవానికే అంకితం చేసే) ఆరాధనల్లో కొన్నిటిని దైవేతరులకు చేయుట. ఇది కూడా "జుల్మ్".

قال تعالى: ﴿إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ﴾ لقمان ١٣

అల్లాహ్ ఆదేశం: ﴿నిశ్చయంగా ఇతరుల్ని దేవునికి భాగస్వాములుగా చేర్చటం పరమ దుర్మార్గం﴾ 31: లుఖ్మాన్: 13
2- ఒక వ్యక్తి తన తోటి మానవులపై చేసే "జుల్మ్". అది వారి శీలమానాల్లో జోక్యం చేసుకొని బాధించడం, లేక వారిని శారీరకంగా బాధించడం, లేక అధర్మంగా వారి సొమ్మును కాజేసి బాధించడం. దైవప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు:

قال النبي ﷺ: (( كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ، دَمُهُ، وَمَالُهُ، وعِرْضُه.)) مسلم.

"ఒక ముస్లిం యొక్క ధన, మాన, ప్రాణము మరొక ముస్లింపై హరాం (నిషిద్ధం)". (ముస్లిం).

قال النبي ﷺ: ((من كانت عنده مظلمة لأخيه من عرضه أو من شيء فليتحلله من قبل ألا يكون دينار ولا درهم، إن كان له عمل صالح أخذ منه بقدر مظلمته، وإن لم يكن له حسنات أخذ من سيئات صاحبه فحمل عليه)) رواه البخاري

ఎవని పై తన సోదరునుని అవమాన పరచిన లేక మరే విధమైన అన్యాయం ఉన్నచో దిర్హమో దీనార్ (డబ్బు, ధనం) చెల్లని ఆ రోజు రాక ముందే (క్షమాపణ కోరి లేక వారి హక్కు ఇచ్చేసి) తొలిగిపోవాలి. (లేదా) ఆ

రోజు బాధించినవాని వద్ద పుణ్యాలున్నచో తను ఎంత అన్యాయము చేసాడో అన్ని పుణ్యాలు తీసుకొనబడును. అతని వద్ద పుణ్యాలు లేనిచో పీడుతుని పాపాలు తీసుకొని అతనిపై వేయబడును. (బుఖారి).

3- మనిషి తన ఆత్మపై చేసుకునే జుల్మ్ (అన్యాయము). అదేమిటనగ నిషిద్ధ విషయాలకు పాల్పడుట. అల్లాః ఆదేశం:

قال تعالى: ﴿وَمَا ظَلَمُونَا وَلَكِنْ كَانُوا أَنْفُسَهُمْ يَظْلِمُونَ﴾ البقرة ٥٧

﴾వారు మాకు ఏ మాత్రం అన్యాయం చేయలేదు. తమకు తామే అన్యాయం చేసుకున్నారు﴿ (2: బఖర: 57).

నిషిద్ధ కార్యాలకు పాల్పడుట మనిషి తన ఆత్మపై "జుల్మ్" (అన్యాయము) చేసినట్లు. ఎందుకనగ అతని ఈ పని అతను అల్లాః శిక్షకు గురికావడానికి కారణమగును.

## ఈర్ష్య

ఈర్ష్య దుర్గుణాల్లో ఓ గుణం. ముస్లిం దాని నుండి దూరంగ మసులు కోవడం తప్పనిసరి. ఎందుకనగ, అల్లాః తన దాసులకు పంచినదానిలో ఆక్షేపించి నట్టగును. అల్లాః ఆదేశం చూడండి:

قال تعالى: ﴿ أَمْ يَحْسُدُونَ عَلَى مَا آتَاهُمُ اللَّهُ مِنْ فَضْلِهِ﴾ النساء ٥٤

﴾ఇతరులను చూచి వారు అసూయపడటానికి కారణం అల్లాః వారికి తన అనుగ్రహాన్ని ప్రసాదించాడనా?﴿ (4: నిసా: 54).

### ఈర్ష్య రెండు రకాలు:

1- మనిషి ఒక వ్యక్తి వద్ద ఉన్న ధనం, లేక విద్య లేక అధికారం లాంటి వరం నశించిపోయి తనకు లభించాలనికాక్షించడం.

2- ఒకరి వద్ద ఉన్న ఓ అనుగ్రహం అది అతనికి లభించకున్నా ఆ వ్యక్తి వద్ద ఉండకుండా నశించిపోవాలని కోరడం.

يقول الرسول ﷺ: ((إيَّاكُمْ والحَسَدَ، فإنَّ الحَسَدَ يَأكُلُ الحَسَنَاتِ كَمَا تَأكُلُ النَّارُ الحَطَبَ أوِ العُشْبَ)) أبو داود

"మిమ్మల్ని మీరు ఈర్ష్య నుండి రక్షించుకోండి. ఎందుచేతనంటే నిప్పు కట్టెల్ని భస్మీపటలంలా చేసినట్లే ఈర్ష్య సత్కార్యాల్ని స్వాహా చేస్తుంది. (అబూ దావూద్).

ఒక వ్యక్తి వద్ద ఉన్న అనుగ్రహం, అది నశించిపోవాలని కాంక్షించకుండా తనకు కూడా అలాంటిదే కావాలని కోరడం ఈర్ష్య అనబడదు.

## మోసం

ముస్లిం తన సోదరుల పట్ల మంచి చేయువాడు. ఏ ఒకరికి మోసం చేయడు. తాను తనకు కోరునది తన సోదరునికి కోరుతాడు. దైవ ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు.

قال الرسول ﷺ: ((مَنْ غَشَّنَا فَلَيْسَ مِنَّا)) رواه مسلم

"మోసము చేయువారు మాలోని వారు కాదు". (ముస్లిం).

أن رسول الله ﷺ مرّ على صُبْرة طعام فأدخل يده فيها فنالت أصابعه بللاً، فقال: ((ما هذا يا صاحب الطعام؟)) قال: أصابته السماء يا رسول الله. قال: ((أفلا جعلته فوق الطعام كي يراه الناس، من غشّ فليس مني)) أخرجه مسلم

దైవప్రవక్త ﷺ ఒక సారి ధాన్యముల కుప్ప నుండి దాటుతు అందులో చెయ్యి వేస్తే వ్రేళ్లకు తడి అంటింది. "ఇదేమిటి ఓ వ్యాపారి?" అని అడిగారు. 'వర్షము కురిసినందు వలన తడిసినవి (అయితే వాటిని నేను క్రింద ఉంచాను) ప్రవక్తా

అని జవాబిచ్చాడు ఆ ధాన్యాల యజమాని. "అదే పైన ఎందుకు ఉంచలేదు ప్రజలకు తెలిసేది. మోసము చేయువారు మాలోని వారు కారు". అని దైవప్రవక్త ﷺ హెచ్చరించారు. (ముస్లిం).

## దుష్గర్వం

మానవుడు తనకున్న విద్యకారణంగా ఒక్కోసారి దుష్గర్వానికి గురి అవుతాడు. ఇక ఇతరులపై, లేక విజ్ఞానులపై పెత్తనం చూపుతూ, వారిని నీచుగా చూస్తాడు. ఒక్కో వ్యక్తి తనకు ఉన్న ఆస్తి, సంపదల కారణంగా దురభిమానానికి లోనయి, ఈ మూలంగా ప్రజల ఎడల అహంకారభావంతో మసులుతాడు.

ఒక్కో మనిషి తనకున్న బలం, శక్తి లేక తను చేసే ఆరాధన లాంటి పనులతో దురభిమానానికి గురవుతాడు.

కాని నిజమైనముస్లిం దుష్గర్వం, దురభిమానానికి గురికాకుండా దాని నుండి దూరంగా జాగ్రత్తగా ఉంటాడు. ఇబ్లీసును స్వర్గం నుంచి వెడలగించింది అతని దుష్గర్వం, అహంకారమేనన్న విషయం ముస్లిం గుర్తుంచాలి. ఆదం అలైహిస్సలాంకు సజ్దా చేయి అని అల్లాః అతన్ని ఆదేశించినప్పుడు అతడు "నేను అతడికంటే శ్రేష్ఠుణ్ణి, నీవు నన్ను అగ్నితో సృష్టించావు. అతన్ని మట్టితో" అని అన్నాడు. అల్లాః కారుణ్యం నుండి అతను దూరం కావడానికి ఇదే కారణం అయింది.

దుష్గర్వం, అహంకారభావం చికిత్స: ఏమిటనగా ప్రతి వ్యక్తి తనకు అల్లాః నొసంగిన అనుగ్రహాల్లో అది; విద్య, లేక ధనం, లేక ఆరోగ్యం మొదలయినవి ఏవైనా, అల్లాః ఏ క్షణంలోనైనా తిరిగి తన నుంచి తీసుకునే శక్తిగలవాడు అని తెలుసుకోవాలి.

## నైతిక గుణాలు ఆర్జించు మార్గాలు

స్వాభావికమైన ఓ గుణాన్ని మార్చుకోవాలంటే అతికష్టం అనడంలో సందేహం ఏ మాత్రం లేదు. అయినా అది అసాధ్యం. అసంభవం కాదు. కొన్ని సాధనాలు. వివిధ మార్గాలున్నవి. వాటి ఆధారంగా మనిషి సద్వర్తన ఆర్జించవచ్చును. అందులో:

1- సలామతుల్ అఖీద (విశ్వాస శుద్ధి): విశ్వాసం మహోన్నతమైన విషయం. సర్వసాధారణంగా మనిషి నడవడిక, స్వభావం, అతని ఆలోచనకు, విశ్వాసానికి, అతను అవలంభించిన మతానికి ప్రత్యక్ష రూపంగా ఉంటాయి.
సద్వర్తనగల విశ్వాసుడే సంపూర్ణ విశ్వాసం గలవాడు. విశ్వాసం సరిగ్గా ఉంటే ప్రవర్తన కూడా చక్కగా ఉంటుంది. సరియైన విశ్వాసంగల వ్యక్తికి అతని ఆ విశ్వాసం సత్యత, దాతృత్వం. సంయమనం. శూరత్వం మొదలయిన సద్గుణాలను ప్రోత్సహిస్తుంది. అదే విధంగా అబద్ధం, పిసినారితనం. కోపం. అజ్ఞానం మొదలయిన దుర్గుణాల నుండి హెచ్చరిస్తుంది.

2- దుఆ: అది గొప్ప ద్వారం. ఒక దాసుని కొరకు అది తెరువబడుతే దైవదాతృత్వం, శుభం కురుస్తునే ఉంటుంది. సద్గుణ సంపన్నుడవ్వాలని, దుర్గుణాలకు దూరంగా ఉండాలని కోరువారు దైవ శరణ కోరాలి. దైవం అతనికి సద్గుణాలు ప్రసాదిస్తాడు. దుర్గుణాల నుండి దూరముంచుతాడు. ఈ విషయంలో మరియు ఇతర విషయాల్లో దుఆ చాల ప్రయోజనకరమైనది. అందుకే దైవప్రవక్త ﷺ వినయ. నమ్రతతో అల్లాని చాలా అర్థించేవారు. అల్లాహ్ ఆయనకు సద్గుణాలు ప్రసాదించాలని. తక్బీరె తహ్రీమ తరువాత చదివే దుఆయే ఇస్తిఫ్తాహ్ లో కోరుకునేవారు.

(( اَللّٰهُمَّ اهْدِنِي لِأَحْسَنِ الْأَخْلَاقِ، لاَ يَهْدِي لِأَحْسَنِهَا إِلاَّ أَنْتَ، وَاصْرِفْ عَنِّي سَيِّئَهَا، وَلاَ يَصْرِفُ عَنِّي سَيِّئَهَا إِلاَّ أَنْتَ )) رواه مسلم

"అల్లాహుమ్మహ్ దినీ లిఅహ్ సనిల్ అఖ్ లాఖి, లా యహ్ ది లిఅహ్ సనిహా ఇల్లా అన్ త. వస్ రిఫ్ అన్నీ సయ్యిఅహా, లా యస్ రిఫ్ అన్నీ సయ్యిఅహా ఇల్లా అన్ త. (ముస్లిం).
భావం: అల్లా! నీవు నాకు సద్గుణాలు ప్రసాదించు. నీవు తప్ప మరెవ్వడూ సద్గుణాలు ప్రసాదించువాడు లేడు. అల్లా! నన్ను దుర్గుణాల నుండి దూరముంచు, నీవు తప్ప మరెవ్వరూ దుర్గుణాల నుండి దూరముంచలేడు.
3- ముజాహద: (ప్రయత్నం, కృషి) ఈ ప్రక్రియంలో "ముజాహద" చాల ప్రయోజనకరంగా ఉంటుంది. ఎవడు సద్గుణాలు అలవర్చుకోటానికి దుర్గుణాలను విడనాడడానికి ముజాహద చేస్తాడో అతనికి అనేక మేళ్ళు లభించును. భయంకరమైన కీడు అతని నుండి దూరమగును. కొన్ని గుణాలు సహజమైనవి, మరికొన్ని ఆర్జించవలసి యుంటాయి. అవి శిక్షణ, అభ్యాసముతో వస్తాయి. మనిషి "ముజాహద" ఒక సారి, రెండు సార్లులేక కొంచం ఎక్కువసార్లు చేసి విడనాడరాదు. జీవితాంతం చేస్తూ ఉండాలి. ఎందుకనగ ఈ "ముజాహద" ఆరాధనలో లెక్కించబడుతుంది. అల్లా ఆదేశం చూడండి.

قال تعالى: ﴿وَاعْبُدْ رَبَّكَ حَتَّى يَأْتِيَكَ الْيَقِينُ﴾ الحجر: ٩٩

﴾తప్పకుండా వచ్చే చివరి గడియ వరకు నీ ప్రభువు దాస్యం చేస్తూవుండు﴿ (15: హిజ్ర్: 99).
4: "ముహాసబ": చెడ్డ పని చేసినప్పుడు తన ఆత్మను విమర్శించి, మరోసారి ఆ చెడ్డపనికి అది పాల్పడకుండా ఉంచే ప్రయత్నం చెయ్యాలి.
5: సద్వర్తన వల్ల సంభవించే ప్రభావాలను యోచించాలి. ఏ విషయం యొక్క ఫలితం ఎలా ఉంటుందో తెలుసుకుంటే, వాటి సత్ఫలితాల్ని గ్రహిస్తే అవి చేయుట మరియు చెయుటకు ప్రయత్నించుట సులభమగును.
6: దుర్గుణాల దుష్ఫలితం పట్ల చింతన చేయాలి. దుర్గుణం వల్ల కలిగే శాశ్వత బాధ, విడదీయని రోధ, పశ్చాత్తాపం, అనుతాపం, ప్రజల మనుస్సుల్లో ద్వేషాలు పెరగటం లాంటి విషయాల్ని గమనించాలి (దుర్గుణం నుండి

దూరము ఉండాలి)

7. ఆత్మశుద్ధి చేసుకోలేననే నిరాశకు గురికాకూడదు. విశ్వాసుడు నిరాశ చెందుట మంచి విషయం కాదు. ఎన్నాటికి అది అతనికి తగనిది. తన సంకల్పాన్ని దృఢపరుచుకొని. సంపూర్ణంగా ఆత్మశుద్ధి చేయుటకు ప్రయత్నం చేయాలి. దానిలో ఉన్న లోపాల్ని. లేకుండా చేసె ప్రయత్నం చేయాలి.

8: మందహాసము. చిరునవ్వుతో ఉండాలి. ముఖము చిట్లించి. మాడ్పు ముఖముతో ఉండకూడదు. ఒక వ్యక్తి తన ముస్లిం సోదరున్ని కలిసినప్పుడు చిరునవ్వు నవ్వుట "సదకా" చేసినంత సమానం. దానిపై అతనికి పుణ్యం. దైవప్రవక్త ﷺ ఇలా శుభవార్త ఇచ్చారు.

قال النبي ﷺ ((تَبَسُّمُكَ فِيْ وَجْهِ أَخِيْكَ لَكَ صَدَقَةٌ)) أخرجه الترمذي

"నీ సోదరున్ని కలిసి చిరునవ్వు నవ్వుట నీకు "సదకా" చేసినంత సమానం". (తిర్మిజి) మరో సందర్భంలో ఇలా తెలిపారు.

وقال النبي ﷺ: (( لاَ تَحْقِرَنَّ مِنَ الْمَعْرُوفِ شَيْئًا وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلِقٍ ))

رواه مسلم

"ఏ ఒక చిన్న సత్కార్యాన్ని చిన్నచూపుతో చూడకండి. అది మీ సోదరున్ని మందహాసముతో కలియుట అయినా సరే". (ముస్లిం).

9: చూచి చూడనట్లు ఉండాలి. ఇది మహాపురుషుల గుణం. ఈ గుణం వలన ప్రేమ ఎక్కువ కాలం ఉండును. (ప్రేమ లేని వారిలో ప్రేమ) కుదిరింపజేయును. శత్రుత్వాన్ని నశింపజేయును.

10: సంయమనం. సహనం: అది సద్గుణాల్లో అతి గొప్పది. జ్ఞానంకలవారి ఉన్నతమైన గుణం. సంయమనం అంటే ఆగ్రహం కలిగినప్పుడు దాన్ని దిగమింగుట. సంయమనం అంటే ఆ గుణంగల వ్యక్తికి కోపం రాకూడదు అని కాదు. ఆగ్రహం పెంచే కారణాల ఉబిలో చిక్కుకొని తీవ్రకోపానికి గురి అయినప్పుడు తనను తాను ఓదార్చుకోవాలి. ఒక వ్యక్తిలో సంయమనం గుణం

చోటు చేసుకుందంటే అతన్ని ప్రేమించేవారి సంఖ్యపెరుగుతుంది. అతన్ని ద్వేషించేవారి సంఖ్య తరుగుతుంది. అతని స్థానం ఉన్నతమవుతుంది.

11: మూర్ఖుల తెరువుకు పోకుండ యుండుట: మూర్ఖుల జోలికి పోనివాడు తన మానాన్ని కాపాడుకుంటాడు. తనకు తాను తృప్తిగా ఉంటాడు. వారి నుండి బాధకరమైన మాటలు వినకుండా శాంతిపొందుతాడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు.

قال تعالى: ﴿خُذِ الْعَفْوَ وَأْمُرْ بِالْعُرْفِ وَأَعْرِضْ عَنِ الْجَاهِلِينَ﴾ الأعراف ١٩٩

﴿మృధుత్వం, మన్నింపుల వైఖరిని అవలబించు. మంచిని ప్రబోధించు. మూర్ఖులతో వాదానికి దిగకు﴾ (వారి తెరువుకు పోకు) (7: ఆరాఫ్: 199).

12: దూషించవద్దు.

13: బాధను మరచిపోవాలి: నీకు ఎవరైన బాధ కలిగిస్తే దాన్ని మరచిపో. అతని పట్ల నీ మనుస్సులో కల్మషం లేకుండా ఉండును. అతనితో భయపడకుండా ఉండు. తమ సోదరుల తరప్పు నుండి కలిగిన బాధను మరువకుండ గుర్తుంచుకునేవారిలో వారి పట్లప్రేమ ఉండదు. అలా మరువనివారు వారితో కలిసి జీవితం గడుపలేరు. ఎంత మరువగలుగుతావో అంత బాధను మరచిపో.

14: మన్నింపు వైఖరి అవలంబించాలి. చెడు చేసినవారికి ప్రతీకారంగా మంచి చేయాలి. స్థానలు ఉన్నతంకావడానికి ఇది ఒక సబబు. అందులో శాంతి ఉంది. ప్రతీకారంతో తృప్తిపడే మనస్సుకు (ఆ అవకాశము ఇవ్వకుండ) నిరోధించినట్టగును.

15: దాతృత్వం: దాతృత్వం ప్రశంసనీయమైనది. పిసినారితనం నిందార్హమైనది. దాతృత్వం ప్రేమను ఆకర్షిస్తుంది. శతృత్వాన్ని దూరం చేస్తుంది. మంచి ప్రస్తావన సంపాదించి. తప్పిదాలను, లోటుపాట్లను కప్పిఉంచుతుంది.

16: అల్లాహ్ వద్ద ప్రతిఫలం పొందే నమ్మకం ఉండాలి. మహోన్నతమైన గుణాలు ఆర్జించడానికి సహాయపడే విషయాల్లో ఇది అతి గొప్పది. ఓపిక, ముజాహద, ప్రజల నుండి బాధలు, కష్టాలు భరించుటకు కూడా ఇది సహాయ

పడుతుంది. విశ్వాసునికి తన సద్గుణాలకు, ఆత్మను అదుపులో ఉంచుకున్నందుకు అల్లాః ప్రతిఫలం ఇచ్చేవాడున్నాడని విశ్వసించినప్పుడు మరింత ఎక్కువ సద్గుణాలు ఆర్జించడానికి ప్రయత్నిస్తాడు. ఈ దారిలో ఎదురయ్యే కష్టాలు కూడా తేలికగా ఏర్పడుతాయి.

17: కోపం నుండి దూరముండాలి. కోపం ఒక అగ్ని. అది గుండెల్లో మంటలు లేపుతుంది. దౌర్జన్యం చేయాలని, ప్రతీకారం తీసుకోవాలని, తృప్తిపొందాలని ప్రోత్సహిస్తుంది. మనిషి తనకు కోపం వచ్చినప్పుడు తన మనుస్సును అదుపులో ఉంచుకుంటే తన మానాన్ని, గౌరవాన్ని కాపాడుకోగలుగుతాడు. తరువాత హీనమైన సాకులు చెప్పే పరిస్థితికి, పశ్చాత్తాపానికి దూరంగా ఉంటాడు. (కోపం ఎంత చెడ్డదో క్రింది హదీసు ద్వారా తెలుస్తుంది).

عن أبي هريرة ﷺ جاء رجل إلى النبي ﷺ فقال: يا رسول الله! أوصني، فقال: ((لا تغضب)) ثم ردد مرارا فقال: ((لا تغضب)). رواه البخاري

అబూ హురైరా ؓ కథనం: ఒక వ్యక్తి ప్రవక్త ﷺ వద్దకు వచ్చి 'నాకు ఏదైనా ఉపదేశించండి' అని అర్థించాడు. ఆయన ﷺ "కోపగించుకోకు" అని బోధించారు. ఆ వ్యక్తి దాని తరువాత కూడా మాటిమాటికి 'ఉపదేశించండి' అని అర్థించసాగాడు. దైవప్రవక్త ﷺ ప్రతీసారి "కోపగించుకోకు" అని మాత్రమే బోధించారు. (బుఖారి)

18- ఉద్దేశ్యపూర్వకమైన ఉపదేశాన్ని, నిర్మాణాత్మకమైన విమర్శనను స్వీకరించాలి. తనలో ఉన్న లోపం అతనికి తెలుపబడుతే దాన్ని స్వీకరించి దాన్ని దూరం చేసుకోవాలి. తన లోపాల పట్ల తాను తెలిసితెలియనట్లు ఉండిపోతే, ఆత్మశుద్ధి సంపూర్ణంగా చేయలేడు.

19: ఒక మనిషికి ఏ పని చేయాలని నిర్ణయించబడిందో దాన్ని అతడు పరిపూర్ణముగా చెయ్యాలి. అలా తను చివాట్లకు, ఎత్తిపొడుపులకు, గద్దింపులకు, నీచమైన సాకులు చెప్పుట నుండి దూరముంటాడు.

20: తప్పు జరుగుతే దాన్ని ఒప్పుకోవాలి. బొంకులాడకుండ జాగ్రత్త ఉండాలి. ఇది సద్గుణానికి ఒక చిహ్నం. ఎలాంటి అబద్ధం చెప్పకుండ ఉంటాడు.

తప్పును ఒప్పుకొనుట ఘనతగల విషయం. అలా ఆ వ్యక్తి ప్రఖ్యాతి ఇనుమడింపజేయబడుతుంది.

21: సత్యం అవశ్యకమైనది. దాని ప్రభావం ప్రశంసనీయమైనది. సత్యం వలన మనిషి గౌరవ, మర్యాద, అతని స్థానం పెరుగుతుంది. అది అసత్య కసటు, వ్యాకులం, పరితాపం, హీనత్వ సాకుల నుండి కాపాడుతుంది. ప్రజలు అతనికి చేసే కీడు నుండి, అతడు నమ్మకద్రోహి కాకుండా రక్షిస్తుంది. అతనిలో గౌరవం, ధైర్యం ఆత్మ విశ్వాసం (సెల్ఫ్ కాన్ఫిడెన్స్) తెచ్చిపెడుతుంది.

22: చెడు చేసినవారిని మాటిమాటికి చీవాట్లు పెట్టుట, ఎత్తిపొడుచుట మానుకోవాలి. ఆ దుర్గుణం ఆగ్రహాన్ని ఆహ్వానిస్తుంది. శతృత్వానికి కారణ భూతమవుతుంది. కష్టతరమయిన విషయాలు వినవలసి వస్తుంది. జ్ఞానుడు, బుద్ధిమంతుడు ప్రతి చిన్న పెద్ద విషయంపై తన సోదరుల్ని చీవాట్లుపెట్టడు. తాను ఓ హేతువు వెతుకుతాడు. ఒక వేళ చీవాట్లు పెట్టవలసి ఉంటే అది మృధువుగా, మంచి విధంగా ఉండాలి.

23: సద్గుణములు, మంచివాళ్ళకు తోడు (దోస్తాన) ఉండాలి. సద్గుణ సంపన్నుడుగా మార్చె విషయాల్లో ఇది అతిగొప్పది. మంచిని మనుస్సులో నాటుకొని యుండుటకు ముఖ్య కారణం అవుతుంది.

24: పరస్పర సంభాషణ, సమావేశ పద్ధతులను పాటించాలి. ఆ పద్ధతులు ఇవి: మాట్లాడే వ్యక్తి మాట శ్రద్ధతో వినాలి. మధ్యలో మాట ఆపవద్దు. అబద్ధం చెబుతున్నాడని (నిందించవద్దు). హేళన చేయవద్దు. మాట పూర్తి కాక ముందు సమావేశం నుండి వెళ్ళ వద్దు.

ఇంకా: సలాం చేస్తు సమావేశంలో పాల్గొనాలి. సలాం చేస్తు బైటికిరావాలి. సమావేశాల్లో ఇతరులకు చోటు కల్పించాలి. కూర్చున్న వ్యక్తిని లేపి అతని చోట కూర్చోవద్దు. కలసి కూర్చున్న ఇద్దరిలో వారి అనుమతి లేకుండా విడదీయ కూడదు. ఒక్కరిని వదలి ఇద్దరు పరస్పరం రహస్యంగా మాట్లాడు కోవద్దు.

25: ప్రవక్త ﷺ జీవిత చరిత్ర చదువుతూ ఉండాలి. అది దాన్ని చదివేవారి ముందు మానవత ఎరిగిన దానికంటే ఒక గొప్ప ఆదర్శాన్ని చూపుతుంది. మానవ జీవిత సరళిలో ఒక సంపూర్ణ మార్గం ఉంచుతుంది

26: ప్రవక్త ﷺ సహచరుల చరిత్రను కూడా చదువుతూ ఉండాలి.

27: సద్గుణాలకు సంబంధించిన రచనలు చదవాలి. అవి సద్గుణాలను బోధిస్తు, వాటి ఘనత తెలుపుతాయి. వాటిని అర్జించటానికి సహాయ పడుతాయి. దుర్గుణాల నుండి హెచ్చరిస్తాయి. వాటి దుష్ఫలితాన్ని, వాటి నుండి దూరముండే విధానాన్ని తెలుపుతాయి.

## విషయ సూచిక    المحتويات


| | | | | |
|---|---|---|---|---|
| 1 | ఇస్లామియ ప్రవర్తన | 3 | الأخلاق فى الاسلام | ١ |
| 2 | సద్వర్తన నిదర్శనాలు | 7 | علامات حسن الخلق | ٢ |
| 3 | దైవప్రవక్త ﷺ ప్రవర్తన | 9 | أخلاق الرسول ﷺ | ٣ |
| 4 | సత్యత | 11 | الصدق | ٤ |
| 5 | అమానతు | 13 | الأمانة | ٥ |
| 6 | వినయము | 14 | التواضع | ٦ |
| 7 | లజ్జా | 15 | الحياء | ٧ |
| 8 | జుల్మ్ - (అత్యాచారం) | 16 | الظلم | ٨ |
| 9 | ఈర్ష్య | 18 | الحسد | ٩ |
| 10 | మోసం | 19 | الغش | ١٠ |
| 11 | దుష్గర్వం | 20 | الغرور | ١١ |
| 12 | నైతిక గుణాలు అర్జించు మార్గాలు | 21 | من وسائل اكتساب الأخلاق | ١٢ |


ﷺ ఈ గుర్తు ఉన్నచోట "సల్లల్లాహు అలైహి వసల్లం" చదవండి.

ؓ ఈ గుర్తు ఉన్నచోట "రజియల్లాహు అన్హు" చదవండి.

يهدى ولا يباع

أوقاف الراجحي
AL RAJHI ENDOWMENT
سلسلة برنامج علمني الإسلام

# الأخلاق في الإسلام

إعداد
شعبة توعية الجاليات بالزلفي

تلغو

طبع على نفقة
إدارة أوقاف صالح عبدالعزيز الراجحي
غفر الله له ولوالديه ولذريته ولجميع المسلمين
www.rajhiawqaf.org